ఖుర్‌ఆన్, మన ఆఖరి ప్రవక్త, వారి అనుచరుల మరియు మన మహాత్ముల విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవ సందేశం)

Volume 3 Issue 2 February 2015

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్

నాజిమ్, ఇదారా అష్రఫుల్‌ఉలూమ్ హైదరాబాదు

మెంబర్ షిప్ వివరాలు

సంచిక వెల: 20/- సంవత్సర రుసుము: 200/-

బ్యాంకు ఎకౌంట్ పేరు: MOHD ABDUL QAVI

బ్యాంకు ఎకౌంట్ నెంబరు: 035210011034204

బ్యాంకు పేరు మరియు బ్రాంచి: ANDHRA BANK, MALAKPET BRANCH

మెంబర్ షిప్ రుసుమును మనీ ఆర్డరు చేయదలచిన వారు ఈ ఆడ్రసుకు పంపించగలరు

Paigam e Hidayath, C/o. Idara Ashraful Uloom, 17-1-391/2/79/A, Khaja Bagh, Saidabad, Hyderabad-59. Phone: 040-24070681, 7702234385

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్‌లైన ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అష్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్ హైదరాబాద్ తరుపున ప్రవేశ పెడుతున్నాను.

Published at 17-1-391/2/79/A, Khaja Bagh Colony, Saidabad, Hyderabad-500059
Phone: 040-24070681, Fax: 040-24071131, Cell: 7702234385

www.idara.info E-mail: paigamehidayath@yahoo.com

విషయ సూచిక

1. సంపాదకీయం	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	5
2. ఖుర్ఆన్ ప్రవచనాలు	ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్ (దామత్)	12
3. జీవిత చరిత్ర	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	17
5. ఇస్లామీ చరిత్ర–17		24
7. గునాహ్–7	ఇమామ్ షంషుద్దీన్ అజ్జహబీ (రెహ్)	25
8. దర్సె ఖుర్ఆన్	ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్ (దామత్)	27
9. జికిరె హబీబ్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	31
10. ఔరతోఁ కీ నమాజ్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ (దామత్)	33
11. షాదీ–3.1	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ (దామత్)	39
12. ఒక తప్పని చేయాల్సిన పని (విధి)		**12**
13. ఒక సున్నత్		**12**

ఉత్తర ప్రత్యుత్తరాల కోసం సంప్రదించండి

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17–1–391/2/79/అ, ఖాజా బాగ్ కాలనీ, సయీ–దాబాద్, హైదరాబాదు–500059.

ఫోను: 040–24070681, 7702234385

నోటు: ఇస్లామ్ మతానికి సంబంధించి ఎటువంటి సందేహాలకైననూ మరియు మన జీవితానికి సంబంధించిన విషయాల పై సందేహాలనూ రాత పూర్వకంగానైనా లేక ఫోను ద్వారా అయినా అడిగి తెలుసుకోవచ్చు. మీరు కోరిన వాటి జవాబులను పత్రి–కలో ప్రచురించబడతాయి లేక మీరు కోరితే ఫోనులోనే సందేహాలను నివృత్తి చేయ బడతాయి. ఫోను నెంబర్లు: 9030557865, 9848097866, 7702234385

సంపాదకీయం

ప్రియమైన పాఠకులకు, అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహు. క్రిందటి నెల అంటే జనవరి మాసంలో కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని మన పాఠకులను కలవడం జరిగింది. ఈ పర్యటనలో చాలా కొత్త విషయాలు తెలిసాయి. వాటిలో కొన్ని నేర్చుకోవలసినవి, కొన్నిటి పై శ్రద్ధ వహించాల్సినవి మరి కొన్ని భాదాకరమైన విషయాలు తెలుసుకున్నాను.

మొదటగా, పాఠకులను కలవడం ఒక ప్రత్యేకమైన అనుభూతిగా చెప్పుకోవచ్చు. కొంత మంది అయితే ఈ పత్రిక వల్ల మాకు తెలియని ఎన్నో విషయాలు తెలుస్తున్నాయని వివరించారు. వాళ్ళు చాలా సంతోషం వ్యక్త పరిచారు. అంతే కాక, ఒక వేళ చందా సమయానికి కట్టకపోతే మీరు మాత్రం ఈ పత్రికను మాకు పంపడం ఆపకండి అని అన్నారు. దానికి నేను, 'దిగులు పడకండి. అలా ఎన్నటికీ జరగదు. ఈ పత్రికను స్థాపించడం యొక్క మూల ఉద్దేశ్యం వ్యాపారం కాదని, ప్రజల వద్దకు నిజమైన ఇస్లాం భోదనలు చేర్చడమేనని' చెప్పుకొచ్చాను.

మనసును హత్తుకొన్న విషయాలలో ఒకటి ఏమిటంటే కొన్ని ప్రాంతాలలోని వారు ఇస్లాంకు ఎంతో దూరంగా ఉండిపోయారు. వాళ్ళు పేరుకు మాత్రమే ముస్లిముగా ఉన్నారు. అటువంటి వారు తమ వాడుక భాషలో ఇస్లాం పరిచయమవడాన్ని ఆ అల్లాహ్ ఇచ్చిన వరంగా భావిస్తూ ఎంతో శ్రద్ధతో ఈ పత్రికను చదువుతున్నారు. వారి ఆనందాన్ని వారి కళ్ళలో చూడడాన్ని ఆ అల్లాహ్ ఇచ్చిన వరంగా భావిస్తున్నాను.

చివరగా, కొంచెం మనసుకు భాద కలిగించే విషయాలు ఏమన్నా ఉన్నాయంటే అవి ఏమిటంటే, కొంత మంది ఈ పత్రికను తెప్పిస్తున్నారు గానీ దానిని చదవకుండా, పోస్టుమాను ఎలా అయితే కవరులో పెట్టి తెచ్చాడో, అలాగే ఉంచుతున్నారు. ఇంకా కొంత మంది అయితే, 'హజ్రత్ పుస్తకం అయితే బావుంది గానీ, టైము దొరకట్లేదు' అని చెప్పారు. ఇంకా కొంత మంది అయితే, 'హజ్రత్ నాకు వీలు కావడం లేదు కానీ మా ఇంట్లో చదువుతున్నారు అని అనుకుంటా' అని చెప్పారు. వాళ్ళందరికీ ఒక అన్నగా, ఒక తమ్ముడిగా ఒక్క విషయం చెప్పదలచుకొన్నాను. 'ప్రియమైన సోదరులారా! ఒక్క సారి మనఃసాక్షిగా ఆలోచించండి. నిజంగానే మనకు టైము దొరకట్లేదా లేక మనము ఇస్లామీ విషయాలను తెలుసుకోవడానికి

అంత ఇంపార్టెన్స్ (ప్రాముఖ్యత) ఇవ్వట్లేదా. అంతే కాక, మనందరికీ ఉదయాన్నే లేచి దిన పత్రిక మాత్రం వదిలి పెట్టకుండా చదువుతాము కానీ అల్లాహ్ మరియు మన ప్రవక్త మన కోసం ఏమి భోదించారన్న విషయాలను తెలుసుకోవడానికి రోజుకి 10 నిమిషాలు కూడా వె –చ్చించలేకపోతున్నాము.

మా సోదర సోదరీమణులారా! ఆలోచించండి. మనము చదవడమే కాక మన ఇంటిల్లిపాది చదువుతున్నారా లేదా అన్నది కూడా పట్టించుకుందాము. ఇస్లామీ విషయాలను తూ.చా తప్పకుండా చదువుదామని ప్రమాణం చేద్దాము. మన ప్రభువైన అల్లాహ్ మరియు మన ఆ –ఖరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మనని ఎలా జీవితం గడపమన్నారు, మన జీవిత లక్ష్యం ఏమిటి? అని తెలుసుకుంటేనే కదా మనము ఈ జీవితా –న్ని సరిగ్గా గడపగలిగేది.

అల్లాహ్ మనందరికీ సరియైన దారిలో పయనించేలా ఆశీర్వదించుగాక. ఆమీన్.

గౌరవనీయులైన పండితులు మరియు పాఠకులారా!

ఇస్లాం అంటే ఏమిటి?

ఎటువంటి సందేహం లేకుండా, ఇస్లాం అంటే ఖుర్ఆన్ మరియు హదీసుల కలయి క అని చెప్పవచ్చు. ఇందువల్లే, విశ్వాసులపై అల్లాహ్ మరియు ప్రవక్తలను తప్పకుండా ఆచ రించాలని విధి చేయబడినది. మన పండితులు ఈ విషయాన్నే ధార్మిక పుస్తకాలలో వివరిం చి ఉన్నారు. అల్లాహ్ యొక్క ఆజ్ఞను అనుసరించే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఆచరించడం మన పై వాజిబ్ విధి చేయబడినది – అన్న ఈ విశ్వాసానికి బలం చేకూరు– స్తూ ఎన్నో ఖుర్ఆన్ యొక్క ఆయత్‌లు మరియు హదీసులు సాక్ష్యం ఇస్తున్నాయి. ఇందువల్లే ఖుర్ఆన్ మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎవరినైతే మొట్టమొదటగా ఉ– ద్దేశించినారో అంటే సహాబా రజియల్లాహు అన్హుమ్ నుండి ఇప్పటివరకు అందరూ ఈ వి– శ్వాసాన్ని తమ యొక్క ప్రాధమిక విశ్వాసముగా భావిస్తూ వచ్చారు. అంతే కాక దీనిని విశ్వా సించని వారిని ఖుర్ఆన్ మరియు హదీసులను నమ్మని వారిగా వెలకట్టి, అటువంటి వారికి మరియు ఇస్లాం ఎటువంటి సంబంధం లేదని విశ్వసిస్తూ వచ్చారు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎవరు?

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు అల్లాహ్ యొక్క ప్రవక్త మరి యు అంతే కాక ఆఖరి ప్రవక్త. అల్లాహ్ తాలా తన ఆఖరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్ల ల్లాహు అలైహి వసల్లమ్ గారి పై తమ ఆఖరి దైవ గ్రంధమైన ఖుర్ఆన్‌ను అవతరింపజేసా–

రు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఆ దేవుని యొక్క ప్రవక్తేనని దివ్య ఖుర్ఆన్ పేర్కొంటుంది. అలా సాక్ష్యమివ్వడమే కాక, అల్లాహ్‌ను విశ్వసించకుండా ఒట్టి ప్రవక్తను విశ్వసించడం సరికాదని మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఆచరించకుండా అల్లాహ్‌ను ఆచరించడం కుదరదని తేల్చి చెప్పింది. అసలు ప్రవక్తలను అనుసరించడానికే పంపబడతారు. అంతే కానీ అల్లాహ్ యొక్క ప్రభోదనలను అల్లాహ్ నుండి దాసులకు చేర్చి ఆ తరువాత ఆ ఇద్దరి మధ్య నుండి తప్పుకుని వెళ్ళిపోవడానికి కాదు. లేక బ్రతికినన్నాళ్ళు దాసులపై రాజ్యం చేయడానికో మరియు చనిపోయిన తరువాత మర్చిపోయి వారిని అనుసరించకుండా ఉండాడానికో, ప్రవక్తలను పంపించడం జరుగదు. వాస్తవంగా, అల్లాహ్‌నే వారిని పంపిస్తారు మరియు వారే వీళ్ళ భాద్యతలను నిర్ణయిస్తారు.

<u>ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ముఖ్యమైన భాద్యతలు:</u>

1) అల్లాహ్ యొక్క భోదనలను (ఖుర్ఆన్) దాసులవరకు చేర్చడం:

يَا أَيُّهَا الرَّسُولُ بَلِّغْ مَا أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ ۖ

ఓ ప్రవక్తా! మీ ప్రభువు తరపు నుండి ఏదైతే అవతరించిందో, వాటిని (దాసులకు) తెలియజేయండి (సూరతుల్ మాయిదహ్: 67)

وَمَا عَلَى الرَّسُولِ إِلَّا الْبَلَاغُ الْمُبِينُ

మరియు ప్రవక్త యొక్క భాద్యత చేర్చడం మాత్రమే (సూరతున్ నూర్: 54)

2) ఆ సందేశాలను (ఖుర్ఆన్‌ను) వివరించడం:

وَأَنزَلْنَا إِلَيْكَ الذِّكْرَ لِتُبَيِّنَ لِلنَّاسِ مَا نُزِّلَ إِلَيْهِمْ

మేము మీ పై ఖుర్ఆన్‌ను అవరింపజేసాము, ఎందుకంటే అలా అవతరించినదానిని దాసులకు విడమరచి వివరిస్తారని. (సూరతున్ నహ్ల్: 44)

3) అల్లాహ్ యొక్క ఆకాంక్ష మేరకు వాటిని ఆచరించడం:

ثُمَّ جَعَلْنَاكَ عَلَىٰ شَرِيعَةٍ مِّنَ الْأَمْرِ فَاتَّبِعْهَا

ఇంకా మేము మిమ్మల్ని ఒక ప్రత్యేకమైన విధానము (ఇస్లాం) పై ఉంచాము, ఇక మీరు ఆ విధానము ప్రకారమునే ఆచరించండి. (సూరతుల్ జాసియహ్: 18)

اتَّبِعْ مَا أُوحِيَ إِلَيْكَ مِن رَّبِّكَ ۖ

మీ పై అవతరించినవాటి ప్రకారంగా మీరు ఆమలు చేయండి (సూరతుల్ అన్ఆమ్: 106)

4) అల్లాహ్ యొక్క వాణిని చదివి వినపించడం, ఖుర్ఆన్ మరియు హిక్మత్ (అహాదీస్: వహీ ఎ గైర్ మత్లూ)లను భోదించడం మరియు విశ్వాసాలను, ఆచరణలను పరిశుభ్రపరచడం, సరిచేయడం:

كَمَا أَرْسَلْنَا فِيكُمْ رَسُولًا مِّنكُمْ يَتْلُو عَلَيْكُمْ آيَاتِنَا وَيُزَكِّيكُمْ وَيُعَلِّمُكُمُ الْكِتَابَ وَالْحِكْمَةَ وَيُعَلِّمُكُم مَّا لَمْ تَكُونُوا تَعْلَمُونَ ﴿١٥١﴾

ఎలాగైతే మేము మీ మధ్య నుండే ఒక ప్రచక్తను పంపించామో, ఎవరైతే మీకు మా యొక్క వాక్కులను చదివి వినిపిస్తారో మరియు మిమ్మల్ని (తప్పుడు పనుల నుండి) పరిశుభ్రం చేస్తారో. మరియు దైవగ్రంధం, హిక్మత్‌లను భోదిస్తారో. (ఇంకా) మీకు తెలియినవి కూడా ప్ర–భోదిస్తారు. (సూరతుల్ బకరహ్: 151)

5) తమ ఉమ్మత్‌నకు (అంటే వారి తరువాత సృష్టించబడిన సమస్త మానవజాతిని) అల్లాహ్ తాలాను మరియు తనను అనుసరించమని ఆహ్వానించడం:

اتَّبِعُوا مَا أُنزِلَ إِلَيْكُم مِّن رَّبِّكُمْ

ఓ దాసులారా! మీ ప్రభువు తరుపు నుండి అవతరించినదానిని ఆచరించండి (సూరతుల్ అ'రాఫ్: 3)

قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ اللَّهَ فَاتَّبِعُونِي

మీరు చెప్పండి! మీరు కనుక అల్లాహ్‌ను ప్రేమిస్తే కనుక నన్ను అనుసరించండి (సూరతుల్ ఇమ్రాన్: 31)

وَهَٰذَا صِرَاطُ رَبِّكَ مُسْتَقِيمًا ۗ

నా ఈ దారి సరియైన ఋజు మార్గం. (అనుసరించండి) (సూరతుల్ ఇమ్రాన్: 31)

6) న్యాయ అన్యాయ భద్దమైన వాటిని తేల్చిచెప్పడం మరియు మంచిని ఆదేశించడం మరియు చెడును విడవాలని చెప్పడం:

يَأْمُرُهُم بِالْمَعْرُوفِ وَيَنْهَاهُمْ عَنِ الْمُنكَرِ وَيُحِلُّ لَهُمُ الطَّيِّبَاتِ وَيُحَرِّمُ عَلَيْهِمُ الْخَبَائِثَ

వారు (ప్రవక్త) వీళ్ళకు మంచిని ఆదేశిస్తారు, చెడునుండి ఆపుతారు, పవిత్రమైన వాటిని న్యా యబద్ధమని చెబుతారు మరియు అపవిత్రమైన వాటిని అన్యాయబద్ధమని నిషేదిస్తాడు

(సూరతుల్ అఅ్రాఫ్: 157)

పైన పేర్కొన్న ఆయత్‌ల వల్ల మనకు అర్ధమయ్యేది ఏమిటంటే, ప్రవక్త గారి హోదా ఒట్టి పో –స్ట్ మ్యాన్ కాదు అంటే అల్లాహ్ యొక్క వాక్యాలను దాసుల వరకు చేర్చడం ఒక్కటే కాదు. అలా చేర్చడమే కాక దానితో పాటుగా అల్లాహ్ తాలా తరుపు నుండి వారి దాసులకు, అ ల్లాహ్ ఆకాంక్ష మేరకు, అల్లాహ్ ఆదేశాలను పాటించేలా చూసే ఖలీఫతుల్లాహ్ అంటే అ– ల్లాహ్ యొక్క ఖలీఫా.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్–ఖుర్ఆన్(నిర్వచనం) వివరించిన విధంగా!

అల్లాహ్ తాలా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి శారీరకంగానూ మరియు మానసికంగానూ పరిపూర్ణవంతులుగా సృష్టించారు. 1) ఈ విషయాన్నే ఖుర్ఆన్‌లో 'ఇన్నక అలా ఖుల్‌కిన్ అజీమ్' అని పేర్కొంటూ వారి ఆలోచనా ధోరణిని, వారి జ్ఞానాన్ని మరియు ఆచరణలను, వీరి విశ్వసనీయతను మరియు నిజాయితీని ఎన్నగనినవని, నమ్మదగినవవని పేర్కొన్నారు.

2) 'లకద్ కాన లకుమ్ ఫీ రసూలుల్లాహి ఉస్‌వతున్ హసనహ్' అని పేర్కొని ప్రవక్త గారి ప్రతీ కదలికను మరియు వాక్కును ఆచరించదగినవి అని దైవ ముద్ర వేసేసారు.

3) 'వమా యన్‌తికు **అ**నిల్ హవా ఇన్ హువ ఇలా వహ్‌యుయ్‌ం యూహా' అని పేర్కొని ప్రవక్త గారి నోటి నుండి వెలువడినవన్నీ సత్యాలు మరియు వాస్తవాలేనని సాక్ష్యం ఇచ్చారు

4) 'ఇన్నల్లజీన యుబాయిఊనక ఇన్నమా యుబాయిఊనల్లాహ' అని పేర్కొంటూ ప్రవక్త గారి ప్రతిజ్ఞను తన ప్రతిజ్ఞగా,

5) 'మయ్‌ం యుతీర్ రసూల ఫకొద్ అతాఅల్లాహ్' అని పేర్కొంటూ ప్రవక్త సల్లల్లాహు అలై –హి వసల్లమ్ గారిని అనుసరించి ఆచరించడాన్ని, కచ్చితంగా తనను అనుసరించినట్లుగా,

6) 'వమా రొమైత ఇజ్ రొమైత వలాకిన్నల్లాహ రొమా' అని పేర్కొంటూ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు చేసినవి తన చేష్టలుగా పేర్కొన్నారు.

7) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి నోటితో 'ఫత్తబిఊనీ యహ్‌బిబుకుముల్లాహ్' చెప్పించి, ప్రవక్త గారిని అనుసరించి ఆచరించడం వల్ల తన ప్రేమాభిమానాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.

8) అల్లాహ్ యొక్క ఆదేశాల అనుగుణంగానే ప్రవక్తలను ఆనుసరించి ఆచరించడానికే పంప డం జరుగుతుందని ఈ ఆయత్ ద్వారా చాటి చెప్పారు 'మా అర్సల్నా మిర్ రసూలిన్ ఇ– ల్లా లి యుతాఅ బి ఇజ్నిల్లాహ్'.

9) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని తప్పక ఆచరించాలని, 'యా అయ్యుహల్లజీన ఆమనూ అతీఉల్లాహ వ అతీఉర్రసూల్' ద్వారా పేర్కొన్నారు.

10) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి హోదాతో సమానంగా ప్రవర్తించడం లేక సా మాన్యులతో ప్రవర్తించిన విధంగా ప్రవర్తించడాన్ని హరామ్ అంటే చట్టబద్దమైనది కాదని ఈ క్రింద పేర్కొన ఆయత్లలో పేర్కొన్నారు. 'అన్నబియ్యు ఔలా బిల్ ముఅ్మినీన మిన్ అన్ఫు సిహిమ్', 'లా తజ్అలూ దుఆ అర్రసూలి బైనకుమ్ క దుఆ ఇ బఅ్జికుమ్ బఅ్జా', 'లా తజ్హరూ లహూ బిల్ కౌలి క జహ్రి బఅ్జికుమ్ లి బఅ్జ్', 'లా తుకద్దిమూ బైన యద– యిల్లాహ వ రసూలిహీ'.

చివరకు పైన పేర్కొన్న ఆయత్ల ద్వారా మనకు అర్థమయేది ఏమిటంటే, ప్రవక్త కేవ లం ఆదేశాలను చేరవేసేవారో లేక తన జాతి యొక్క ముఖ్యుడో లేక అతను వచ్చిన సమ– యంలో నాయకుడో కాదు. ప్రవక్త గారు, అల్లాహ్ తరుపున పంపబడ్డ ఋజు మార్గాన్ని (మోక్ష మార్గాన్ని) తెలియజేసేవారు మరియు అనుసరించదగినవారు. ఎందుకంటే ప్రవక్త గారిని విశ్వసించకుండా తనను విశ్వసించడాన్ని మరియు ప్రవక్త గారిని ఆచరించకుండా త నను ఆచరించడాన్ని నాకిస్ అని (అంటే లోపభూయిష్టమని) మరియు అనుగ్రహించబడదు అని పేర్కొన్నారు. మరియు తన దివ్య గ్రంధమైన ఖుర్ఆన్ గురించి 'ఇన్న హాజల్ ఖుర్ఆన యహ్దీ లిల్లతీ హియ అక్వము' అని పేర్కొన్నారో అలాగే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గురించి 'ఇన్నక లతహ్దీ ఇలా సిరాతిమ్ ముస్తకీమిన్' అని పేర్కొ న్నారు. ఇందువల్లే ఎహెలె సున్నత్ వల్ జమాఅత్ 'ఇస్లాం–ఖుర్ఆన్ మరియు హదీసుల కలి యక' అని విశ్వసిస్తారు. ఖుర్ఆన్ మరియు హదీసుల బంధం ఎటువంటిదంటే గుండెకు మరియు ఛాతికి (గుండెను భద్రంగా ఉంచబడ్డ ఛాతి ఎముకల పంజరం), శరీరానికి మరి యు ఆత్మకు ఉన్నటువంటి బంధం. ఎందుకంటే వీటిలో ఏది ఉండాలన్నా రెండోది తప్పక ఉండాలి. ఇలాగే, మన ప్రభువు పేర్కొన్న వాస్తవమైన మతమైన ఇస్లాంను, ఖుర్ఆన్ మరి– యు హదీసులను వేరు చేసి వివరించలేము.

ప్రవక్త – ఒక ఆటవిక, నిరక్షరాస్యమైన నిర్వచనం

అల్లాహ్ యొక్క దివ్య గ్రంధము ఇంత స్పష్టంగా వివరించిననూ, ఈ జాతిలో కాలానుగుణం గా తప్పుడు దారి పట్టిన వర్గాలు పుడుతూ వచ్చాయి. ఇవి తమ యొక్క స్వలాభం పొందడా నికి తమ సొంత తెలివికి షికారు అయ్యి ఏకీభావంతో కూడిన ధర్మాలను తమకు అర్థమ– య్యేరీతిలో మార్చి విడిగా ఒక వర్గంగా ఏర్పడిపోతూ ఉన్నారు. మరియు ఇస్లామీ విశ్వాసా లను వ్యతిరేకించేవారికి ఇలాంటి వ్యక్తుల లేక వర్గాల విషయం తెలియగానే వాళ్ళు ఈ వర్గా లవారిని ఇహలోకాపు సుఖాల వైపు ప్రలోభపెట్టో లేక భయపెట్టో వారి గుప్పెట్లో పెట్టుకుం టారు మరియు ఇస్లాంనకు వ్యతిరేకమైన కార్యాలలో వీళ్ళని ఉపయోగిస్తూ ఉంటారు. అంతే కాక ఇస్లాంను పేరుప్రఖ్యాతలను దెబ్బ తీయడానికి కూడా కుట్రలు పన్నుతూ ఉంటారు.

చెప్పొచ్చేది ఏమిటంటే, దైవ గ్రంధమైన ఖుర్ఆన్‌ను అర్థం చేసుకోవాలన్నా మరియు ఖుర్ఆన్ భోదిస్తున్న ప్రకారం నడుచుకోవాలన్నా అహాదీసులు ఎంతో అవసరం. ఈ యొక్క ప్రముఖమైన విశ్వాసాన్ని దెబ్బతీయడానికి దెబ్బతీయడానికి కొందరు పుట్టుకొచ్చారు మరి యు పుట్టించబడ్డారు కూడా. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువాత నుండి ఇ ప్పటి వరకు అమలు చేస్తూ వస్తున్న మన పెద్దలను మరియు ఇస్లామీ విశ్వాసులను కాదని వీళ్ళు తమ సొంత తెలివితో కొత్త ఆలోచనలను ఇస్లామీ విశ్వాసుల మనసులలో పుట్టించి, 1400 సంవత్సరాల నుండి ఒక్కట్టి ఉంటూ వస్తున్న ముస్లిమ్‌లను చీల్చుతున్నారు. వీళ్ళు ప్రవ క్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఒక పోస్ట్‌మ్యాన్ లాగానే చూస్తున్నారు. (నౌజుబిల్లాహ్ అల్లాహ్ మనందరిని ఈ అంధ విశ్వాసం నుండి దూరంగా ఉంచుగాక). అంటే అల్లాహ్ యొక్క వాక్కులను మానవాళి వరకు చేర్చడమే వీరి పని అని ప్రవక్తలందరి హెూదా ఇంతేన ని వివరిస్తున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అల్లాహ్ పంపిన ప్రవక్తగా వా రిని అనుసరించి ఆచరించడం వాజిబ్ కాదని (తప్పక ఆచరించాలి అన్న అవసరం లేదని) అంటున్నారు. కానీ ఒక నాయకునిగానో లేక ముస్లిమల జాతి యొక్క పెద్దగానో వారిని ఆచ రించడం వాజిబ్ అవుతుంది అదీ వారు బ్రతికున్నంత వరకే అని అంటున్నారు. వీళ్ళ పరం– గా 'ఇతాఅత్' అంటే 'బ్రతికున్నవారిని ఆచరించడం' అని అర్థం మరియు ప్రవక్త గారు చని పోయిన తరువాత 'ఇతాఅత్' అంటే 'వారిని ఆచరించడం' ఎటువంటి రకంగా చూసినా వ ల్ల కాదు.

కూర్పు

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

ఖుర్ఆన్ ప్రవచనాలు

ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్ దామత్ బరకాతుహుమ్

సూరతుల్ జిల్జాల్

ఈ సూరహ్ మదనీ అంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మదీనా నగరములో ఉండగా అవతరించింది. ఖుర్ఆన్ వరుసక్రమం ప్రకారము 99వది. ఇందులో 8 ఆయత్‌లు మరియు 1 రుకూ ఉన్నాయి.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్. بِسْمِ اللَّهِ الرَّحْمَـٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు మరియు అత్యంత దయామయుడైన అల్లాహ్ పేరుతో మొదలు పెడుతున్నాను.

إِذَا زُلْزِلَتِ الْأَرْضُ زِلْزَالَهَا ﴿١﴾

1. ఇజా జుల్జిలతిల్ అర్ఝు జిల్జాలహా,

ఎప్పుడైతే భూమిని భూకంపాలతో కుదిపి వేయడం జరుగుతుందో,

وَأَخْرَجَتِ الْأَرْضُ أَثْقَالَهَا ﴿٢﴾ 2. వ అఖ్‌రొజతిల్ అర్ఝు అస్‌కాలహా,

మరియు ఎప్పుడైతే భూమి తన పై ఉన్న భారాన్ని బయటకు తీసివేస్తుందో, (1)

(1) అంటే, భూమి, తనలో పాతిపెట్టి ఉంచిన వాళ్ళందరినీ మరియు తనలో ఉన్న వివిధ రకాల ఖజానాలన్నిటినీ బయటకు తీసి వేస్తుంది అంటే బయటకు పారేస్తుంది.

ఒక హదీసులో, 'ఎవరైనా డబ్బు కోసం మరెవరినైనా హత్య చేసినా లేక డబ్బు మరియు సంపద కోసం బంధువుల హక్కులను కాలరాచినా లేక వాటికోసం దొంగ తనాలు చేసినా, ఆ సమయంలో భూమి బయటకు పారవేసిన ఆ సంపదను చూసి-వీటి కోసమా నేను ఇవన్నీ చేసింది-అని పశ్చాత్తాప పడతాడు. ఆ తరువాత ఇన్ని పడి ఉన్నా వాటిపై కనెత్తి కూడా చూడడు' అని వివరించి ఉంది.

وَقَالَ الْإِنسَانُ مَا لَهَا ﴿٣﴾ 3. వ కాలల్ ఇన్‌సాను మా లహా.

మరియు మానవుడు (ఇదంతా చూసి) దీనికి (భూమికి) ఏమయింది? అని అంటాడు.

يَوْمَئِذٍ تُحَدِّثُ أَخْبَارَهَا ﴿٤﴾ 4. యౌమయిజిన్ తుహద్దిసు అఖ్బారొహా,

ఆ రోజు భూమి తనలో (దాచుకుని) ఉన్న విషయాలన్నిటినీ చెప్పేస్తుంది, (2)

(2) ఈ భూమి పై చేసినవన్నిటినీ, అది మంచి అయినా సరే లేక చెడు అయినా సరే, చెప్పేస్తుంది.

بِأَنَّ رَبَّكَ أَوْحَىٰ لَهَا ﴿٥﴾ 5. బి అన్న రొబ్బక ఔ హాలహా.

ఎందుకంటే, మీ ప్రభువు దానికి ఆ ఆదేశాన్నే ఇచ్చిఉంటాడు కనుక.

يَوْمَئِذٍ يَصْدُرُ النَّاسُ أَشْتَاتًا لِّيُرَوْا أَعْمَالَهُمْ ﴿٦﴾

6. యౌమఇజియ్ఁ యస్దురున్నాసు అష్తాతల్ లియురౌ అఅ్మాలహుమ్.

ఆ రోజు మానవుల కర్మలు చూపించబడతాయి. (అందుకని వాళ్ళందరూ) వేరు వేరు గుంపులు గుంపులుగా తిరిగి వస్తారు. (3)

(3) 'తిరిగి వస్తారు' అంటే తమ తమ సమాధుల నుండి హషర్ మైదానం వైపు తిరిగి వస్తారని చెప్పవచ్చు.

ఈ సూరహ్‌లో చెప్పినట్లు 'కర్మలు చూపించబడతాయి' అంటే మంచి చేసిన వారికి తమ తమ కర్మలు చిట్టా మరియు అలాగే చెడు చేసిన వారికి తమ తమ పాపాల చిట్టా ఇవ్వబడతాయి.

మరియు 'తిరిగి వస్తారు' అంటే "చేసిన పుణ్యాలు మరియు పాపాల లెక్కలు పూర్తయిన తరువాత (హిసాబ్ తరువాత) వాళ్ళు వేరు వేరు గుంపులుగా వస్తారు. ఆ తరువాత మంచి చేసిన వారికి తమకు లభించే పుణ్యాలను మరియు పాపాలు చేసిన వారికి తమకు లభించే శిక్షలను చూపించబడతాయి" అనే పరమార్థం కూడా వివరించ బడుతుంది.

فَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُ ﴿٧﴾

7. ఫ మయ్ఁ యఅ్మల్ మిస్కాల జర్రతిన్ఁ ఖైరొయ్ఁ యరొహ్.

అలా, ఎవరైనా రవ్వంత మంచి చేసి ఉన్నా (దాని ప్రతిఫలాన్ని) చూస్తాడు,

وَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَرَهُ ﴿٨﴾

8. వ మయ్ఁ యఅ్మల్ మిస్కాల జర్రతిన్ఁ షర్రొయ్ఁ యరొహ్.

జురియు ఎవరైతే రవ్వంత చెడు చేసి ఉన్నా (దాని పర్యవసానాన్ని) చూస్తాడు. (4) (4) ఇక్కడ 'చెడు' అంటే ఆ నేరాలు వేటిని అయితే బ్రతికి ఉండగా అల్లాహ వద్ద క్ష మాపణలు అడగలేదో (తౌబా చేయలేదో). ఎందుకంటే స్వచ్ఛమైన తౌబా వల్ల నేరాలు క్షమించబడతాయి. అదీ ఎలాగంటే అతడు అసలు నేరమే చేయలేదన్నట్లుగా!

అంతే కాక స్వచ్ఛమైన తౌబా అంటే ఏ నేరాలకైతే ప్రాయశ్చిత్తం చేసుకోవచ్చో అంటే ఉదాహరణకి ఇతరుల హక్కులను కాలరాస్తే ఆ హక్కులను తిరిగి ఇచ్చేయ-డం లేక విధి చేయబడిన ప్రార్థనలను వదిలివేస్తే వాటిని ప్రార్థించడం మొదలైనవి.

==========

==========

==========

సూరతుల్ ఆదియాత్

ఈ సూరహ్ మక్కియ్యహ్ అంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మక్కా నగరములో ఉండగా అవతరించింది. ఖుర్ఆన్ వరుసక్రమం ప్రకారము 100వది. ఇందులో 11 ఆయత్‌లు మరియు 1 రుకూ ఉన్నాయి.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్. بِسْمِ اللَّهِ الرَّحْمَـٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు మరియు అత్యంత దయామయుడైన అల్లాహ్ పేరుతో మొదలు పెడుతున్నాను.

وَالْعَادِيَاتِ ضَبْحًا ﴿١﴾ 1. వల్ ఆదియాతి జొబ్హా,

ఆ గుర్రాల సాక్షిగా ఏవైతే రొప్పుతూ పరుగులు పెడతాయో,

فَالْمُورِيَاتِ قَدْحًا ﴿٢﴾ 2. ఫల్ మూరియాతి కొద్హా,

ఇంకా (లంకించేటప్పుడు) తమ గిట్టెలతో నిప్పు రవ్వలను పుట్టిస్తాయో,

فَالْمُغِيرَاتِ صُبْحًا ﴿٣﴾ 3. ఫల్ ముగీరాతి సుబ్హా,

ఇంకా ప్రగటి పూట దండయాత్ర చేస్తాయో,

فَأَثَرْنَ بِهِ نَقْعًا ﴿٤﴾ 4. ఫ అసర్‌న బిహీ నక్‌ఆ,

ఇంకా ఆ సమయాన దుమ్ము రెపుతాయో,

فَوَسَطْنَ بِهِ جَمْعًا ﴿٥﴾ 5. ఫవ సత్‌న బిహీ జమ్‌ఆ,

ఇంకా అదే సమయంలో సమూహం మధ్యలోనుండి దూసుకుపోతాయో, (1)

(1) పైన చెప్పిందంతా యుద్ధంలో వాడే ఆ గుర్రాల గురించి వేటిపై సవారు అయి యుద్ధం చేస్తామో. వాటి పై ప్రమాణం చేయడం వెనుక పరమార్థం ఏమిటంటే,

ఆ గుర్రాలు తమ యజమాని మీద ఎంత విశ్వాసం కనబరుస్తాయంటే, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ యజమానుల ప్రాణాలను రక్షిస్తాయి. అల్లాహ్ తాలా ఇంతటి పెద్ద జంతువును కూడా మనిషి చెప్పుచేతలలో నడిచేట్లుగా చేసాడు. కాని పాపాలు చేసే మానవునికి 'జంతువు అయిన ఆ గుర్రాలు తమ యజమాని పై ఇంత విశ్వాసం చూపుతుంటే, మానవుడైన నువ్వు మాత్రం నీ యజమానికి దానిలా విశ్వాసం చూపలేకపోతున్నావు' అని గుర్తుచేయడం జరుగుతోంది.

అందుకే తరువాత వచ్చే వాక్యాలలో, 'మానవుడు అంటే పాపాత్ములైన మానవులు చాలా కృతజ్ఞతా హీనుడు' అని పేర్కొనబడింది.

إِنَّ الْإِنسَانَ لِرَبِّهِ لَكَنُودٌ ﴿٦﴾ 6. ఇన్నల్ ఇంసాన లి రొబ్బిహీ లకనూద్.

మానవుడు తన ప్రభువు పట్ల కృతజ్ఞతా హీనుడు.

وَإِنَّهُ عَلَىٰ ذَٰلِكَ لَشَهِيدٌ ﴿٧﴾ 7. వ ఇన్నహూ అలా జాలిక ల షహీద్.

మరియు ఈ మాటకు స్వయంగా అతడే సాక్షి. (2)

(2) అంటే మానవుడు చేసే పనులే వాడు ఎలాంటివాడన్న విషయానికి సాక్ష్యమిస్తాయి.

وَإِنَّهُ لِحُبِّ الْخَيْرِ لَشَدِيدٌ ﴿٨﴾ 8. వ ఇన్నహూ లి హుబ్బిల్ ఖైరి ల షదీద్.

మరియు వాస్తవమేటిటంటే అతడు ధనసంపదల పట్ల వ్యామోహం కలిగి ఉన్నాడు. (3)

(3) అంటే ధనసంపదల పట్ల వ్యామోహం అంటే ధర్మపరమైన విధుల నుండి ప్రక్కదోవ పట్టించేదో లేక తప్పుడు పనులను చేయించే వ్యామోహం అని అర్థం.

أَفَلَا يَعْلَمُ إِذَا بُعْثِرَ مَا فِي الْقُبُورِ ﴿٩﴾

9. అ ఫలా యత్‌లము ఇజా బుత్‌సిరొ మా ఫిల్ కుబూర్,

ఏమిటి? ఆ సమయసంధర్భం గురించి అతడికి తెలియదా? ఎప్పుడైతే సమాధులలో ఉన్నవాటన్నిటినీ బయటకు విసిరిపరవేయడం జరుగుతుందో,

وَحُصِّلَ مَا فِي الصُّدُورِ ﴿١٠﴾ 10. వ హుస్సిల మా ఫిస్ సుదూర్,

మరియు మనసులలో ఉన్న వాటన్నిటినీ బయటకు వెలువడించడం జరుగుతుందో, (4) (4) అంటే చనిపోయిన వారి శవాలను సమాధులనుండి బయటకు తీసివేయడం జరుగుతుంది మరియు మనసులలో దాగి ఉన్న రహస్యాలన్నీ బయట పెట్టడం జరుగుతుంది.

إِنَّ رَبَّهُم بِهِمْ يَوْمَئِذٍ لَّخَبِيرٌ ﴿١١﴾

11. ఇన్న రొబ్బహుమ్ం బిహిమ్ యౌమఇజ్జిల్ల ఖబీర్.

కచ్చితంగా అతడి ప్రభువు ఆ రోజు అతడి గురించి (అతడి పరిస్థితి ఏమిటన్నదాని గురించి) పూర్తిగా ఎరిగి ఉన్నాడు.

==========

తప్పకే ఆమలు చేయాల్సినవి (ఫిక్ ఫీల్డ్)

తల్లి తండ్రులతో మంచిగా ఉండడం

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఇలా ప్రభోదించారు, “మీ ప్రభువు తీర్పు ఇచ్చేసాడు, ఏమని అంటే అల్లాహ్ తప్ప వేరెవరిని ఆరాధించకూడదు మరియు తల్లిదండ్రులతో మంచిగా ఉండాలి.” (సూరతుల్ బనీ ఇస్రాయీల్: 23)

వివరణ: తల్లి తండ్రుల సేవ చేయడం మరియు వాళ్ళతో మంచిగా ప్రవర్తించడం తప్పని సరిగా ఆచరించవలసిన విధి.

==========

మన ప్రియమైన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఆచరణలు

ప్రతి మంచి పని కుడి వైపు నుండి చేయడం

హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా గారు ఇలా అన్నారు, ‘అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు చెప్పులు (బూట్లు) వేసుకోవాలన్నా, తల దువ్వుకోవాలనాన్న, శుభ్ర పరచుకోవాలన్నా మరియు ప్రతీ (మంచి) పనిని కుడి వైపు నుండి ప్రారంభించడాన్ని ఇష్ట పడేవారు.” (బుఖారీ: 168)

మనందరి ఆఖరు ప్రవక్త హజ్రత్ **ముహమ్మద్** సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి

జీవిత చరిత్ర

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్
నాజిమ్ ఇదారా అషఫుల్ ఉలూమ్ హైదరాబాదు

ప్రవక్తగారి హత్యకు కుట్ర

ఇక మక్కాలో చాలా కొద్ది మంది ముస్లింలు మిగిలి ఉన్నారు. వీరు కొన్ని కారణాల వల్ల వలస వెళ్ళలేకపోయారూ. ముఖ్యమైన అనుచరులలో (సహాబా) హజ్రత్ అబు బకర్ **రజియల్లాహుఅన్హు**, హజ్రత్ అలీ **రజియల్లాహుఅన్హు** తప్ప అందరూ వెళ్ళి పోయారు. ఆ సమయంలో ఎవరూ లేరు కనుక, ఇస్లాం యొక్క ప్రచారాన్ని ఆపడానికి ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారిని ఎదైనా ఒకటి చేయాలని పన్నాగం పన్నారు. ఈ విషయమై మక్కావారు మక్కాలోని సమావేశ మందిరంలో (దార్-ఉల్-నద్వా (* సమావేశమైనారు. షైతాను ఒక ముసలి వాడి వేషంలో ఆ సమావేశ మందిరానికి వచ్చాడు.

*ఈ meeting hall ను .అన్న పేరుతో మక్కాలో నిర్మించారు "దారుల్ నద్వా" లుమక్కాలో జరిగే అన్ని ముఖ్యమైన సమావేశా, తీర్మానాలు ఇక్కడే జరిగేవిప్రవక్త .

సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి మావయ్య కొడుకైన హకీం ఇబ్నెహజామ్ రజియల్లాహుఅన్హు దీని బాగోగులు చూసుకునేవారుఆయన ., మక్కాను ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారు జయించిన తరువాత ఇస్లాం స్వీకరించారుఈ . యుల్లాహుఅన్హుకు హజ్రత్ హకీం రజియల్లాహుఅన్హు కట్టడాన్ని హజ్రత్ మావియ రజి లకు అమ్మేశారు మరియుఒక లక్ష దిర్హమ్ఆ మొత్తం పేదవారికి పంచేసారు.

ఒకడు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారిని వెలి వేద్దామని చెబితే ఆ ముసలివాడు వారించాడు. మరొకడు బంధించే విషయమై ఆలోచన ఇస్తే ఆ ముసలివాడు వద్దన్నాడు. ఎప్పుడైతే అబు జహల్ హత్య చేద్దామని చెప్పాడో అప్పుడు అతడు సరేనన్నాడు. (*)ఈ meeting యొక్క కులాసాను అల్లాహ్ తన ఖురాన్‌లో ఈ విధంగా వివరించారుఎప్పుడైతే విగ్రహారాధకు .ఆ సమయం చెప్పుకోదగినది" .లు ప్రవక్త

సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారికి విరుద్ధంగా ఆలోచించసాగారో, ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారిని చెరలో పెట్టాలని లేక వారిని హత్య చేయాలని లేక ఊరి నుండి వెలి వేయాలనివాళ్ళు కుట్ర పన్నుతుంటే అదే సమయంలో అల్లాహ్ తన . ిధంగా రూప కల్పన చేయసాగారు మరియు అల్లాహ్ అందరికంటే పరిపూర్ణ ."రూపకల్పన చేయువాడు

"ఈ హత్య కోసం మక్కాలోని అన్ని వంశాలనుండి ఒక్కొక్కరిని ఎంపిక చేద్దాము. ఎందుకంటే ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి వంశంవారు ఇన్ని వంశాలవారితో ప్రతీకార యుద్ధం చేయలేరు." అని చెప్పాడు. ఈ ప్రతిపాదనను సమావేశంలో పాల్గొన్న వారందరూ ఒప్పుకున్నారు మరియు ఈ ప్రతిపాదనను కార్యరూపంలో పెట్టడానికి ఖురైష్‌లోని ఒక్కో కుటుంబం నుండి ఒక్కో యువకుడను ఎంపిక చేసారు.

ఒక విచిత్రం

మక్కావారికి ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారితో చాలా క్రూరమైన, అఘోరమైన శత్రుత్వమున్నా, అయనను బాధలకు గురి చేసినా, ఆయన మీద నమ్మకం కుడా అంత కంటే ఎక్కువ ఉండేది. ఎల్లప్పుడు నిజం చెప్పే గుణం, నమ్మకం, విశ్వాసం వంటి గుణాలలో అందరూ ఆయనను **సల్లల్లాహుఅలైహివసల్లమ్** పొగిడేవారు. విచిత్రమైన విషయమేటిటంటే, ఎప్పుడైతే వారిని చంపటానికి పన్నాగం పన్నుతున్నారో, ఆ సమయంలో ఎంతో మంది డబ్బు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి దగ్గర ఉంచియున్నారు .సుబ్‌హానల్లాహ్! ఎవరు కుడా నమ్మలేని విచిత్రమైన విషయమేమిటంటే ఏ సమయంలో శత్రువులు ఆయన **సల్లల్లాహుఅలైహివసల్లమ్** తల నరకడానికి కత్తులు దూసి ఉన్నారో, అదే సమయంలో మక్కావారు తన దగ్గర దాచి ఉంచిన డబ్బును ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు ఇంకొకరితో తిరిగి ఇచ్చే పనిలో నిమగ్నమై ఉన్నారు. اللهم صل وسلم وبارك عليه وعلى آله

ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి హిజ్రత్

భూలోకంలో ఉన్నవారు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారికి విరుద్ధంగా ఉపాయాలు పన్నుతుంటే పైవాడు తన లీలలను ప్రదర్శించబోతున్నాడు. అల్లాహ్, ప్రవక్త

సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి దగ్గరకు హజ్రత్ జిబ్రయీల్ **అలైహిస్సలామ్** ను పంపించి శత్రువులు పన్నిన పన్నాగం ఆయనకు తెలియజేసారుమరియు ఆయనను . **సల్లల్లాహుఅలైహివసల్లమ్** యస్రిబ్ వైపు వలస(హిజ్రత్) వెళ్ళమని ఆజ్ఞాపించారు. ఆజ్ఞ అందగానే ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు హజ్రత్ అలీ **రజియల్లాహుఅన్హు** ను తను పడుకునే చోట పడుకోమన్నారు. ప్రొద్దున్నే తన దగ్గర దాచిపెట్టిన డబ్బులను ఎవరివి వారికి తిరిగి ఇచ్చేసి యస్రిబ్కు వలస రమ్మన్నారు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు ,హజ్రత్ అలీ **రజియల్లాహుఅన్హు** కు అన్నీ అప్పజెప్పి సూరహ్ యాసీన్ చదువుతూ తన గది నుండి బయటకు వచ్చి నేరుగా సన్నిహితుడైన హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** వద్దకు వెళ్ళారు. దారిలో కాబాతుల్లాహ్ను చూసి బాధపడుతూ ఇలా అన్నారు. **"అల్లాహ్ మీద ఒట్టు! నా వద్ద మక్కా కంటే ఎక్కువ ప్రియమైనది ఏదీ లేదు. మక్కావారు కనుక ఈ నగరాన్ని విడిచేలా చేయకపోతే, నిన్ను ఎప్పుడూ విడిచిపెట్టేవాడను కాను."**

ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** ను రెండు మూడు రోజుల ముందే సిద్ధంగా ఉండమని చెప్పారు. అందువల్ల ఆయన సిద్ధంగా ఉన్నారు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు వచ్చిన తరువాత ముఖ్యమైన సామాను తీసుకుని బయలు దేరారు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు బయలు దేరిన తరువాత, మొట్టమొదటగా 'సౌర్' అనే గుహలో విశ్రాంతి తీసుకున్నారు.

భాగస్వామి, అభిమాని మరియు విధేయుడు అయిన హజ్రత్ సిద్దిఖ్-ఎ-అక్బర్ **రజియల్లాహుఅన్హు** ,ఈ ప్రయణంలో ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి పట్ల తన విధేయతను మరియు అభిమానాన్ని చాటి చెప్పారు. ఆయన తన శరీరాన్ని సవారుగా చేసి 'సౌర్' కొండ పైకి ఎక్కించారు. తను వేసుకునే శాలువాను చించి గుహలో ఉన్న రంధ్రాలన్నిటినీ మూసి వేసారు) రంధ్రాలలో నుండి విష సర్పాలు వస్తాయని(. ఒక్క రంధ్రం మిగిలి ఉంటే దానిని తన కాలి చీలిమండాన్ని అడ్డుగా పెట్టి మూసివేసాడు. ఆ రంధ్రంలో నుండి ఒక విష సర్పం వచ్చి అబు బకర్ **రజియల్లాహుఅన్హు** గారి చీలమండాన్ని కాటువేసింది. హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** చాలా బాధతో

చలించిపోయారు గాని తను కదిలితే ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి నిద్రకు భంగం కలుగుతుందని ఇసుమంతైనా కదలలేదు.

దారిలో నడిచేటప్పుడు అన్ని వైపుల నుండి నడిచేవారు. అంటే శత్రువులు ఎటు నుండి వస్తారోనని అప్పుడప్పుడు కుడి వైపు నుండీ, అప్పుడప్పుడు ఎడమ వైపు నుండీ, అప్పుడప్పుడు వెనుక వైపు నుండీ, అప్పుడప్పుడు ముందు వైపు నుండీ నడిచేవారు. అల్లాహ్ తన సందేశం ద్వారా హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు**ను ఎంపిక చేశారంటే ఇక అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి రహస్యమైన ప్రయాణమైన హిజ్రత్ కొరకు ఒక నమ్మకమైన భాగస్వామిని మరియు విధేయుడను అల్లాహ్ ఎంపిక చేసాడు. అత్యుత్తమ అభిమానానికి ఒక ఉదాహరణ ఏమిటంటే హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** ఒక్కరే కాదు తన ఇంటిల్లిపాది ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి ఈ రహస్యమైన ప్రయాణంలో భాగస్వాములైనారు.

హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి భాగస్వామి, హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** గారి కొడుకు గూఢాచారి, హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** గారి కూతురు వారి కోసం భోజనాలు తయారు చేసేది, హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** గారి బానిస దారిలో సేవ చేయడానికి, హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** గారి ఒంటె సవారు, హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** గారి సంపాదన ప్రయాణ ఖర్చుగా ఉపయోగపడినాయి.

فجزى الله ابابكر عنا وعن سائر المسلمين احسن الجزائ۔

అల్లహ్! మా తరుపు నుండి మరియు మొత్తం ముస్లిముల తరుపు నుండి కూడా అబు బకర్ గారికి ఉన్నతమైన ప్రతిఫలాన్ని ఇవ్వు.

మక్కా నాయకులు అనుకున్నదొక్కటి ....

ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి ఇంటిని ఉదయం వరకు యువకులు చుట్టుముట్టి ఉన్నారు. ఉదయం అయిననూ బయటకు ఎవరూ రాకపోయేసరికి వాళ్ళు అసహనంతో లోనికి వెళ్ళి చూస్తే హజ్రత్ అలీ **రజియల్లాహుఅన్హు** తప్ప ఇంకెవరూ లేరు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు రాత్రే వెళ్ళిపోయారని హజ్రత్ అలీ

రజియల్లాహుఅన్హు చెప్పారు. దీంతో వాళ్ళకు కోపం వచ్చి, పన్నిన పన్నాగం సఫల మవ్వక పోయేసరికి, ఎవరైతే ముహమ్మద్‌ను పట్టుకు వస్తారో అతడికి 100 ఒంటెలు బహుమానంగా ఇస్తామని ప్రకటించారు. బహుమానం కోసం అందరూ నాలుగు వైపులా వెతక సాగారు.

మూడు రోజులు 'సౌర్' గుహలో

కొంత మంది వెతుకుతూ వెతుకుతూ గుహ వరకు వచ్చేసారు. కాళ్ళ వైపు వంగి చూసుంటే ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు మరియు హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ **రజియల్లాహుఅన్హు** దొరికిపోయేవారు. అల్లాహ్, ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారిని కాపాడాలనుకున్నారు. అందుకే అల్లాహ్ ఆజ్ఞతో ఒక సాలీడు గుహ ద్వారం దగ్గర బూజు కట్టింది. వచ్చిన వారిలో ఒకడు, "గుహలో చూడాల్సిన అవసరం లేదు. ఎవరైనా వెళ్తే బూజు ఉండేది కాదు. పదండి. మరో వైపు వెళ్ళి వెతుకుదాం" అని అన్నాడు.

ఆ సమయంలో హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ **రజియల్లాహుఅన్హు** చాలా భయపడి పోయారు. అప్పుడు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు సమాధాన పరుస్తూ, "మనం ఇద్దరం. మన మధ్యలో మూడోవాడు ఉన్నాడు. అతడే అల్లాహ్. భయపడాల్సిన అవసరం లేదు" అని అన్నారు. హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ **రజియల్లాహుఅన్హు** గారి కొడుకు, అబ్దుల్లాహ్, రోజంతా మక్కాలో తిరుగుతూ ఎవరూ గమనించకుండా జరిగేవి గమనిస్తూ ఉండేవాడు. సాయంత్రానికి ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి దగ్గరకు వచ్చి అంతా చెప్పేవాడు. హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ **రజియల్లాహుఅన్హు** గారి బానిస ఆమిర్ బిన్ ఫహీరా కొద్ది దూరంగా రోజంతా మేకలను మేపి, రాత్రికి పాలు ఇచ్చి వెళ్ళేవాడు. ఇలా మూడు రోజులు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు మరియు హజ్రత్ అబూ బకర్ సిద్దిఖ్ **రజియల్లాహుఅన్హు** గారు గుహలో గడిపారు.

రాతి నీడలో

ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు రాత్రంతా పడుకోలేదు మరియు ప్రొద్దున్న నుండి ఎడారిలో నడిచీ నడిచీ బాగా అలసిపోయారు. హజ్రత్ అబూ బకర్ **రజియల్లహుఅన్హు** గారు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారికి విశ్రాంతి నివ్వాలని

తపించిపోయారు. అంత పెద్ద ఎడారిలో నీడకు ఆస్కారమే లేదు. కానీ ఉన్నట్టుండి ఒక పెద్ద రాయి ఎడారిలో వాళ్ళ ముందు ప్రత్యక్ష్యమైంది. అది పెరుగుతూ పెరుగుతూ సూర్యుడను కప్పివేసింది. దాంతో ఒక వైపు ఎండ మరియు మరోవైపు నీడ ఏర్పడింది.

ఆ నీడలో ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారిని విశ్రాంతి తీసుకోమని చెప్పి హజ్రత్ అబూ బకర్ **రజియల్లహుఅన్హు** పర్యవేక్షిస్తూ ఉండిపోయాడు. ఒక మేకలను తోలేవాడు అటు వైపు నుండి వెళ్తుంటే అతడిని అడిగి పాలు తీసుకుని ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు లేచిన తరువాత ఆయనకు ఇచ్చారు. ఈ సేవకు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు చాలా సంతోషించారు మరియు ముగ్దులైనారు.

శత్రువే రక్షణ కల్పించాడు

మరుసటి రోజు ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు, హజ్రత్ సిద్దీఖ్-ఎ-అక్బర్ **రజియల్లాహుఅన్హు**, ఆయన బానిస ఆమిర్ బిన్ ఫహీరా, ఎడారిలో దారి చూపించేవాడు కలిసి సముద్ర తీరం వెంబడి ఉన్న ఎడారిలో ప్రయాణం సాగించసాగారు. యస్‌రిబ్ వెళ్ళడానికి ఎవరూ ఆ దారిలో వెళ్ళేవారుకారు. అందుకనే ఆ దారిని ఎంచుకున్నారు. మక్కా వారు ప్రకటించిన బహుమానం మీద యావతో సురాఖ బిన్ జూషమ్ ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారిని వెంబడిస్తూ ఆయనని చూసేసాడు. ఈ విషయం తెలిసిన ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు అతడి నుండి రక్షించమని అల్లాహ్‌ను ప్రార్థించారు. ప్రార్థన వల్ల అతడి గుర్రం ఇసుకలో కూరుకు పోయింది. అతడు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారిని క్షమించమని కోరగా , ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు తిరిగి ప్రార్థించగా గుర్రం ఇసుకలో నుండి బయటకు వచ్చేసింది. ఇలా మూడు సార్లు జరిగింది .ఈ సంఘటనతో భయపడిపోయి తిరిగి వెళ్తూ దారిలో కనిపించిన వారితో, "నేను చాలా దూరం వరకు వెళ్ళి చూసి వచ్చాను. వెళ్ళినా లాభం లేదు" అని చెప్పి వెనక్కి తీసుకువెళ్ళసాగాడు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి చమత్కారం వల్ల చివరకి “శత్రువే రక్షించేవాడైనాడు”.

ఆస్తిపాస్తులు - పరలోక వాంఛ

, అదే సమయంలోబరీరా అస్లమి' కలిసాడు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు ఆయనకి ఇస్లాం గురించి వివరించారు. ప్రవక్త గారి మాట్లాడే తీరు చూసి ఆయన ఇస్లాం స్వీకరించారు. ఆయన తనతో పాటు 70మందిని తీసుకు వచ్చి ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి చేతుల మీద ఇస్లామ్ స్వీకరించారు. తరువాత అతడు తన తలపాగా తీసి దానిని జెండాగా ఎగురవేసి ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారితో పాటు మదీనా వెళ్ళారు. దారిలో, "ఓ ప్రజలారా! ఎవరు వస్తున్నారో తెలుసా? అలాంటి ఇలాంటి వ్యక్తి కాదు. నీతి నిజాయితీలను పాటించే చక్రవర్తి, శాంతిని కోరే మహారాజు వస్తున్నాడు" అని ప్రకటించసాగారు.

ఎండిన చనుబాల నుండి పాలు

ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారికి దారిలో ఆకిలి వేయటం చూసి హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** గారు చాలా కలవరపడి పోయారు. ఇంతలో వారికి ఒక గుడారం కనిపించింది. అది, అబూ మాబద్' గారిది. ఆ సమయంలో ఇంట్లో ఆయన భార్య ఉమ్మె మాబద్ గారు ఉన్నారు. హజ్రత్ అబూ బకర్ **రజియల్లాహుఅన్హు** గారు తినడానికి ఎమైనా ఉన్నాయేమోనని అడిగారు. ఒక ముసలి మేక ఉంది కాని దాని చనుబాలు ఎండిపోయాయని పాలు లేవని చెప్పారు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు తెమ్మనగా దానిని ఆయన వద్దకు తీసుకు వెళ్ళారు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు అల్లాహ్‌ను ప్రార్థించారు. తరువాత చూస్తే ఆ మెక చనుబాలు పాలతో నిండి ఉన్నాయి. పాలు పితికి మొదట ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారికి ఇచ్చారు. తరువాత అందరూ కడుపు నిండా పాలు తాగారు. ఈ విచిత్రమైన సంఘటనను చూసిన అబు మాబద్, "ఈయనను, మాయగాడు అని అంటారా?" అని అన్నారు. దానికి ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు,"అందరూ అలాగే అంటారు" అని సమాధానమిచ్చారు. అబు మాబద్, "నేను సాక్ష్యం చెబుతున్నాను. మీరు ఏమైతే చెబుతారో అవి సత్యాలు" అని అన్నాడు. ఆ తరువాత అతడు, అతడి ఇంట్లోని వారందరూ ఇస్లాం స్వీకరించారు.

మదీనా వారి ఎదురు చూపులు

మక్కా నుండి ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు బయలు దేరిన సంగతి మదీనా వారికి తెలిసిపోయింది. వారు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి రాక కోసం కళ్ళలో ఒత్తులు పెట్టుకుని చూడసాగారు. అందరి ఇళ్ళలో పండగ వాతావరణమే. వారు ఉదయాన్నే నమాజు చదివి, జనావాసం నుండి బయటకు వచ్చి మక్కా నుండి వచ్చే దారి వైపు చూస్తూ ఉండిపోయేవారు. సూర్యుడు పైకి వచ్చేవరకు వేచి చూసి, ప్రయాణీకులు కనిపించకపోయేసరికి తిరిగి వెళ్ళిపోయేవారు. ఒక రోజు వాళ్ళు వేచి చూసి వెళ్ళిన తరువాత ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు, వారి తోటి ప్రయాణీకులు అక్కడకు చేరారు. రోజూ, మదీనా వారి ఆత్రుత, ఆసక్తి గమనించే ఒక యూదుడు, మొట్టమొదటి సారిగా ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లం** గారిని, ప్రయాణీకులను చూసి ఒక కొండ పైకి ఎక్కి, "ఓ మదీనా వాసులారా! మీరు ఎవరి కోసమైతే ఎదురు చూసేవారో , వారు వచ్చేసారు" అని అరిచారు. అది విన్న మదీనా వారు సంతోషం ఆపుకోలేక పరిగెత్తుకుంటూ వచ్చారు. పెద్దలను చూసి పిల్లలు కూడా ఆనందంతో పాటలు పాడుతూ పరుగులు తీసారు. (56) ఆ రోజు 12 రబీయుల్ అవ్వల్, సోమవారం, మధ్యాహ్న సమయం.

++

ఇస్లామీ చరిత్ర–19

జుల్ కర్నైన్

దివ్వఖుర్ఆన్‌లోని సూరతుల్ కహఫ్‌లో ఒక చక్రవర్తి గురించి పేర్కొనబడినది. ఆ చక్రవర్తి పేరే జుల్ కర్నైన్. ఆ చక్రవర్తి గారు చాలా పవిత్రమైన మనసు కలిగిన వారు. వారి వల్లే బనీ ఇస్రాయీల్ జాతి వారు బాబుల్ యొక్క దాస్యం నుండి విముక్తి పొందగ లిగింది. మరియు యరూషలెమ్ అంటే బైతుల్ ముకద్దస్ అన్ని విధాలుగా శిధిలమైన త– రువాత, వీరి చేతులమీదుగానే తిరిగి నిర్మించడం జరిగింది. వారు తూర్పు నుండి పడమ ర వరకు ప్రయాణించడమేగాక గెలుపొందుతూ వచ్చారు.

